సుస్థిర పాలన కోసం బీఆర్‌ఎస్‌ను గెలిపించండి

సనత్‌నగర్ అభ్యర్థి శ్రీనివాస్ యాదవ్



మాట్లాడుతున్న తలసాని శ్రీనివాస్ యాదవ్

బన్సీలాల్‌పేట్: సమర్థవంతమైన నాయకత్వం..సుస్థిర పాలన కోసం బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని ఆ పార్టీ సనత్ నగర్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. పద్మారావునగర్ పద్మనాభ రెసిడెన్సీ, బాపూజీనగర్, సవరాల బస్తీల్లో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. గతంతో పోల్చుకుంటే హైదరాబాద్ నగరం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. నగరంలో పలు చోట్ల ఫ్లైఓవర్లు, నూతన రోడ్ల నిర్మాణాలు, శాంతిభద్రతల పరిరక్షణ అనేక అభివృద్ధి కార్యక్రమాలతో విశ్వనగరంగా విరాజిల్లుతోందన్నారు. తొమ్మిదేళ్లలో దేశంలోని అనేక ప్రాంతాలకు హైదరాబాద్ ఓ మోడల్‌గా నిలిచిందన్నారు. మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో ఐటీ రంగంలో దూసుకెళ్తోందని ఎంతో మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. ఇటీవల పద్మారావునగర్ పరిసర ప్రాంతాల్లో లక్షలాది రూపాయల వ్యయంతో అనేక ప్రజాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజారీటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్ గౌడ్, ఏసూరి మహేష్, బాల్‌రెడ్డి, క్రిష్టారావు, చక్రధర్ యాదవ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధం

బీజేపీ సనత్‌నగర్ అభ్యర్థి మర్రి శశిధర్‌రెడ్డి



మాట్లాడుతున్న మర్రి శశిధర్‌రెడ్డి

సనత్‌నగర్: బీఆర్‌ఎస్ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని, ఈ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని బీజేపీ సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన బేగంపేట డివిజన్‌లోని భరణి కాంప్లెక్స్, సింధికాలనీ, ప్రశాంత్ అపార్ట్‌మెంట్స్, గ్రీన్ గేట్ అపార్ట్‌మెంట్స్ ప్రాంతాల్లో ఇంటింటి పాదయాత్ర చేశారు.ఆయన మాట్లాడుతూ.. తన హయాంలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా అభివృద్ధి పనులు చేశానని బీఆర్‌ఎస్ పాలకులకు కమీషన్ల మీద ఉన్న శ్రద్ధ ప్రజల సంక్షేమం మీద లేదన్నారు. అభివృద్ధి పనులు కేవలం కమీషన్ల కోసమే అన్నట్లుగా మారిందని విమర్శించారు. పాదయాత్రలో ప్రజలు ఎన్నో సమస్యలను తన దృష్టికి తీసుకువస్తున్నారని, ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ విధానాలను రాష్ట్రంలో కూడా అమలుచేసి పకడ్బందీగా నియామకాలను జరుపుతుందన్నారు. షేక్‌గౌస్, నీతిన్‌షైన్, సత్యలక్ష్మి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

Format C-1

(for candidate to publish in News papers, TV)

Declaration about Criminal Cases (As per the Judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in W.P. (Civil) No.536 /2011 (Public Interest Foundation & Ors. V/s. Union of India & Anr.)

Name and Address of the Candidate: VENELA G V, D/o Late **VITTAL GUMMADI** R/o. H.No. 1-23-125/1, Janampata, Bhoodevi Nagar, Near Pochamma Temple, Venkatapuram, Tirumalgiri, Hyderabad, Telangana-500015.

Name of the Political Party : **Indian National Congress**

(Independent candidate should write "Independent" here)

Name of the Election : Assembly Election

Name of the Constituency : Secunderabad Cantonment SC Constituency-71

I **VENELA G V**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal cases

Sl. No.	Name of Court	Case No. & dated	Status of Case (s)	Section (s) of Acts concerned And brief description Of offence (s)
1.	NIL	NIL	NIL	NIL

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) Of order (s)	Description Of offence (s) & Punishment Imposed	Maximum Punishment Imposed
1	----	----	----

Sd/- VENELA G V, Secunderabad Cantonment SC Constituency-71

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించాలి

సనత్‌నగర్ అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ



మాట్లాడుతున్న సల్మాన్ ఖుర్షిద్

సనత్‌నగర్: తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి కానుకగా రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు కావాలని కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం బేగంపేట ఓల్డ్ పాటిగడ్డలో బహిరంగ సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సల్మాన్ ఖుర్షీద్ మాట్లాడుతూ.. ఓటుతో జీవితం మారబోతుందని, అందరికీ మేలు చేసే కాంగ్రెస్‌ను గెలిపించి ఆ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఓల్డ్ పెన్షన్ స్కీమును తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు. సనత్‌నగర్‌లో నీలిమను గెలిపించి మంచి భవిష్యత్ నిర్మాణానికి నాంది పలకాలన్నారు. ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు బలమూరి వెంకట్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ తుఫాన్ వీస్తుందన్నారు. నీలిమ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పాఠశాలలు కావాలని ప్రజలు డిమాండ్ చేస్తే ప్రభుత్వం మాత్రం బార్లు, వైన్స్ ఓపెన్ చేస్తుందని విమర్శించారు.

పద్మారావునగర్: తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సనత్‌నగర్ అభ్యర్థి కోట నీలిమ కోరారు. పద్మారావునగర్ పరిసర ప్రాంతాల్లో ఆదివారం ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయ మార్పును కోరుకుంటున్నారని..అందుకోసం కాంగ్రెస్ రావాలని ప్రజలు ఆశిస్తున్నారన్నారు. ఆరుగ్యారంటీలపై ప్రజల్లో విశేషమైన స్పందన లభిస్తుందన్నారు. ప్రచారం సందర్భంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి అక్కున చేర్చుకుంటున్నారని తెలిపారు.

అభివృద్ధికి అడ్డుపడి ఓట్లెలా అడుగుతారు

బీజేపీ అభ్యర్థి శ్రీగణేశ్



కంటోన్మెంట్: కంటోన్మెంట్ అభివృద్ధికి ఏమాత్రం పాటుపడని మంత్రి తలసాని ఏ ముఖంతో బీఆర్‌ఎస్‌కు ఓటేయాలని అడుగుతారని బీజేపీ అభ్యర్థి శ్రీగణేశ్ ప్రశ్నించారు. నీళ్లు, నిధులు అన్నీ సనత్‌నగర్‌కు మళ్లించుకుని, కంటోన్మెంట్‌కు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. కంటోన్మెంట్‌లో డమ్మీ ఎమ్మెల్యే ఉంటేనే తమ ఆటలు సాగుతాయని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఆదివారం పికెట్‌లోని బీజేపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. డబుల్ బెడ్రూమ్ మంజూరులో అవినీతి జరిగిందని స్వయంగా వెల్లడించిన మంత్రి తలసాని, ఇప్పుడేం సమాధానం చెబుతారన్నారు. తొమ్మిదిన్నరేళ్లలో సనత్‌నగర్‌కు ఎన్ని నిధులు వెచ్చించారు? కంటోన్మెంట్‌కు ఎంతిచ్చారో స్పష్టం చేయాలన్నారు. బడులు, గుడులు సహా చివరికి శ్మశానాల అభివృద్ధి విషయంలోనూ కంటోన్మెంట్ వివక్షకు గురవుతోందన్నారు. రక్షణ భూముల్లో నివసిస్తున్న పేదలకు పట్టాల విషయంలో రాష్ట్ర ప్రతినిధిగా ఏనాడైనా ప్రయత్నించారా అని నిలదీశారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు తమ తండ్రుల పేరు చెప్పుకుని ఓట్లు అడగటం తప్ప, ప్రజలకు ఏం చేస్తారో చెప్పకపోవడం శోచనీయమన్నారు.

కాంగ్రెస్‌తోనే ముస్లింల అభ్యున్నతి

కంటోన్మెంట్: కాంగ్రెస్‌తోనే ముస్లింల అభ్యున్నతి సాధ్యమని కర్నాటక మైనారిటీ సంక్షేమం, వక్ఫ్, హౌజింగ్ శాఖల మంత్రి జమీర్ అహ్మద్ అన్నారు. కార్ఖానాలోని కాంగ్రెస్ సీనియర్ నేత ఆయూబ్ ఖాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెలకు మద్దతుగా నిర్వహించిన మైనారిటీ సమ్మేళనానికి కర్నాటక రవాణ శాఖ మంత్రి రామలింగారెడ్డితో కలిసి హాజరయ్యారు. జమీర్ అహ్మద్ మాట్లాడుతూ.. తెలంగాణలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తామని విస్మరించిందన్నారు. బీఆర్‌ఎస్ రాష్ట్రంలో ఒకే ముస్లిం అభ్యర్థికి టికెట్ ఇచ్చిందని బీఆర్‌ఎస్ నుంచి ఒక్క ముస్లిం కూడా ఎంపీ లేడన్నారు. తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ముస్లింలకు తగిన న్యాయం దక్కుతుందన్నారు. పేదల సంక్షేమం కోసం జీవితాంతం పాటుపడిన గద్దర్ కుమార్తె వెన్నెలను గెలపించాలని కోరారు.

కంటోన్మెంట్‌లో గులాబీకి తిరుగులేదు

కంటోన్మెంట్: కంటోన్మెంట్‌లో గులాబీ పార్టీకి తిరుగులేదని మంత్రి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని 5వ వార్డులో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితతో కలిసి పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. అన్నివర్గాల ప్రజలంతా బీఆర్‌ఎస్ వైపే ఉన్నారని సంక్షేమ సర్కారునే ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే తలసానిని సీఎం చేయాలి

లాలాపేట: ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి అధికారంలోకి వస్తే తెలంగాణకు బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రి చేస్తామని రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి ప్రకటించాలని ప్రొ. గాలి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వస్తే ఈటల రాజేందర్, కాంగ్రెస్ వస్తే మధుయాష్కిగౌడ్, బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ముఖ్యమంత్రిగా చేయాలని డిమాండ్ చేశారు. పార్టీలకతీతంగా బీసీలంతా ఐక్యంగా ఉంటూ రెడ్డి, వెలమలను ఈ ఎన్నికల్లో ఓడించాలన్నారు. కొల్లాపూర్‌లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న బర్రెలక్కకు ఉన్న సోయి బీసీలకు ఉంటే ఏనాడో ఈ రాష్ట్రానికి బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి అయ్యేవారన్నారు. న్యాయవాది నాగుల శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ.. 75 ఏళ్ల నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీసీ సీఎం కాకపోవడానికి కారణం అనైక్యతే అన్నారు. ఈ సమావేశంలో పల్లి నాగేశ్వర్‌రావు, నందికంటి సాయికుమార్,అర్జున్ యాదవ్, భాస్కర్ తదితరులున్నారు.

Format C-1

Declaration About Criminal cases

(As Per the Judgment dated 25th September 2018 ,of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors .Vs. Union of Candidate & Anr.)

Name and address of candidate: **Marri Shashidhar Reddy**
S/O.Dr. Marri Channa Reddy
R/o. H.No. 1-11-252/13/23,
Begumpet, Hyderabad-500016

Name Of Political Party: **Bharatiya Janata Party (BJP)**

Name of Election : **Legisiative Assembly Election (MLA)**

Name Of Constituency: **Sanathnagar (62)**

I, **Marri Shashidhar Reddy,** a candidate for the above mentioned Election,declare for public information the following details about my criminal antecedents:

S.NO	Pending Criminal Cases			Details about cases of criminal offfencs	
	Name of Court	Case No. and Status of case	Selection (S) of Acts concerned and brief description of offence (S)	Name of Court & date (s0 of Order (s)	Description of offense (s) & Punishment imposed.
1	NIL	NIL	NIL	NIL	NIL

Sd/- Marri Shashidhar Reddy, 62- Sanathnagar Candidate